# అమరావతి 'మెట్రో'కు రూ.250 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రాకపోవటంతో ఖరారు చేయలేదు. ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. సంస్థల సాంకేతిక మదింపు ముగిసినా ఆర్థిక అంచనా పూర్తవలేదు. నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో టెండర్ల ప్రక్రియ కొలిక్కిరానుంది. 'మెట్రో' అధికారులు భూసేకరణకు సన్నద్ధమయ్యారు. ఏలూరు రోడ్డులో పనులను తక్షణం చేపట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. శ్రీధరన్ స్థానిక 'మెట్రో' కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. దిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ చేపట్టాల్సిన పనులు, ఎలా ముందుకెళ్లాలన్న అంశాలపై దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

# జూనియర్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో భర్తీచేయతలపెట్టిన 891 పోస్టుల్లో 81 జూనియర్ అసిస్టెంట్స్ పోస్టుల్ని ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ మేరకు ఏపీ ఆరోగ్య, వైద్య శాఖ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది.